CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines

# అలోపతి మందులు, వాటి రకాలు



## ఔషదాలు / మందులు అంటే?

- ✓ ఔషదాలు అనేవి రోగి యొక్క అనారోగ్యాన్ని తగ్గించి సమతూల్య ఆరోగ్యాన్ని పెంపొందించడానికి తోడ్పడేవి.
- ✓ ఔషదాలు మనుషుల మరియు పశువులలో రోగ నిరోధన, చికిత్స, వ్యాధి నయం చేయడంలో ఉపయోగపడుతుంది.
- ✓ ఔషదాలు ఆరోగ్యాన్ని అనారోగ్యం నుండి తిరిగి పెంపొందించడానికి తోడ్పడుతుంది.

## ప్రిస్ క్రిప్షన్ లేకుండా తీసుకునే మందులు (ఓ.టి.సి మందులు)

- ✓ ప్రిస్ క్రిప్షన్ లేకుండా తీసుకునే మందులు అనగా రోగి తనంతట తానుగా మందుల దుకాణం నుండి మందులు కొనుక్కోవడం లేదా ఫార్మసిస్ట్ సిఫార్సు చేసిన మందులు వాడటం.
- ✓ ఈ మందులు చాలా వరకు సురక్షితం మరియు వీటివల్ల దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. ఓ.టి.సి మందులు రోగి స్వతాహగా తీసుకుంటారు.
- ✓ ఓ.టి.సి మందులు ప్రచారణలో ఉన్నాయి.
- ✓ ఉదా: పారాసిటమాల్, ఆస్పిరిన్, విటమిన్స్, కాలమిన్ లోషన్.
- ✓ కొన్ని ఔషదాలు ఇతర దుకాణంలో కూడా లభించును.

## ప్రిస్క్రిప్షన్ మందులు

- ✓ ఈ మందులు కేవలం అర్హత కలిగిన వైద్యుడి (అల్లోపతిక్ / డాక్టర్ / డెంటిస్ట్ / పశువైద్యుడు) యొక్క ప్రిస్క్రిప్షన్ లోనే కొనుగోలు చేసుకోవలసినవి. ఈ విధానం చట్టబద్ధమైనది.
- ✓ ఫార్మసీ దుకాణాలు / మందుల దుకాణాలు ప్రిస్ క్రిప్షన్ లేకుండా ఇలాంటి మందులు అమ్మడం చట్ట రిత్యా నేరం.
- ✓ ఈ మందులు వైద్యుడి సలహా ప్రకారం లేదా వైద్యుడు నిర్ణయించిన ప్రకారం తీసుకోకపోతే ప్రమాదకరం ఇవి జాగ్రత్తగా ఉపయోగించడం అవసరం.
- ✓ ఈ మందులు లేబుల్ పైన ఎడమ వైపు ఎర్రటి గీత ద్వారా, ఎడమ వైపు ఉన్న Rx నమూనాతో ఒక హెచ్చరిక ఉంటుంది.

**హెచ్చరిక: “షెడ్యూల్ H, $H_1$, X మందులు: వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ద్వారా మాత్రమే అమ్మగలరు”**

- ✓ కొన్ని మందులకు ఎడమ వైపున చివరన NRx అని మరికొన్నిటికి xRx అని ఎరుపు రంగులో రాసి ఉంటుంది. ఇవన్ని షెడ్యూల్ x మందులుగా వేరుచెయ్యబడినవి. ఉదా: కేటామైన్, మేథైల్ ఫెనిడేట్, ఒసేలమివిర్.
- ✓ షెడ్యూల్ G మందులకు లేబుల్ పైన ఒక హెచ్చరిక ఉంటుంది. అది ఈ మందులు వైద్యుడి పర్యవేక్షణలో మాత్రమే తీసుకొనవలెను. ఉదా: మేట్ ఫార్మిన్, ఇన్స్-లిన్, ప్రోమిథాజైడ్.
- ✓ మాదక ద్రవ్యాలు (నార్కోటిక్ మందులు) మరియు షెడ్యూల్ x మందుల యొక్క ప్రిస్క్రిప్షన్ యొక్క ఒక డూప్లికేట్ ఔషద విక్రేయుని దగ్గర భద్రపరచవలెను.


Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

Campaign for Awareness on Responsible Use of Medicines

# మందుల రకాలు

## మందులు సులభంగా వేసికోనేందుకు అవి వేరువేరు రకాలుగా తయారు చేయబడినవి.

### ఓరల్ డోసేజ్ ఫార్మ్స్:

ట్యాబ్లెట్స్,
క్యాప్సుల్స్,
లాసింజస్,
ఓరల్ లిక్విడ్స్

### ఎక్స్ టర్నల్ యూస్ ఏజెంట్స్:

లోషన్, క్రీమ్స్, ఆయింట్ మెంట్స్, లినిమెన్ట్స్, జెల్, డస్టింగ్ పౌడర్స్, ట్రాన్స్ డర్మల్ ప్యాచ్, ప్లాస్టర్, నాసల్ డ్రాప్స్, నాసల్ స్ప్రే, ఐ డ్రాప్స్, ఐ ఆయింట్ మెంట్స్, ఇయర్ డ్రాప్స్, గార్గిల్, మౌత్ వాష్, సపొసిటరీస్, పెస్సరీస్, వెజైనల్ క్రీమ్స్, ఇనేలర్స్

### పేరెంట్రల్స్ ప్రిపరేషన్స్:

ఇంజెక్షన్స్, ఐ.వి. ఫ్లూయిడ్స్, ఇంట్రా మస్క్యులర్, స్పైనల్, సబ్ క్యుటేనీయస్, ఇంట్రాడర్మేల్.



**ట్యాబ్లెట్స్:**
ఫిల్మ్ కోటెడ్, సుగర్ కోటెడ్, ఎంటెరిక్ కోటెడ్, బై-లేయర్డ్, సుబ్లింగువల్, డిస్పెర్సీబుల్ Etc.



**ట్యాబ్లెట్స్:**
సాఫ్ట్ జెల్ క్యాప్సుల్
హార్డ్ జెల్ క్యాప్సుల్స్.



**ఓరల్ లిక్విడ్ :**
సస్పెన్షన్, ఎమల్షన్, లింకేటుసన్, ఎలిగ్జల్, సిరప్, సొల్యూషన్.



**లోజెంగ్స్**




**లోషన్ :**
క్రీం, ఆయింటి మెంట లినిమెంట్స్, జెల్



**డస్టింగ్ పౌడర్స్ :**
ట్రాన్స్ డర్మల్ ప్యాచెస్, ప్లాస్టర్స్.



**ఐ డ్రాప్స్ :**
ఐ ఆయింట్ మెంట్, ఇయర్ డ్రాప్స్.



**సపోసిటోరీస్ :**
వేజైనల్ పెస్సరేస్, వేజైనల్ క్రీం.



**మౌత్ వాష్:**
గార్గిల్స్



**ఇంజెక్షన్ :**
ఇంట్రావీనస్
ఇంట్రామస్కులర్
స్పైనల్, ఇంట్రాడిమ్మల్.



**నాసల్ డ్రాప్స్:**
నాసల్ స్ప్రే




**ఇన్ హేలర్స్ :**
మీటర్ డోస్ ఇన్ హేలర్స్
రోటా హేలర్స్.

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines

# ప్రిస్ క్రిప్షన్ మరియు దాని ప్రాముఖ్యత


Prescription

Dr. Pradeep Mishra, M.B.B.S., M.D.
Reg. No.: GMC 123
Address : F1-G7, South End Apts., Charmawood (Fbd.) 121001, Tel No.: 0129-4082421

Date : 15-02-2014

**Patient's Name** : Achin Oberoi **Sex**: M Age: 20 Wt: 75 Kg.
**Patient's Address** : 1A, Surajkund Road, Prahladpur, New Delhi- 110044

Rx

Valium (DIAZEPAM) 5 mg
1 tab at night x 20 days --- 20 tab

Doctor's usual sign
Date: 15-02-2014

**DO NOT REFILL (DISPENSE ONLY ONCE)**

Sample

**ముఖ్య లీగల్ డాక్యుమెంట్.**

- ప్రిస్ క్రిప్షన్ ఒక చట్టపరమైన పత్రం. ఇది రోగికి అర్హత కలిగిన డాక్టర్ మందులు జారీ చేయడం/ కొనుగోలు కోసం ఉపయోగపడుతుంది.

**మీరు మందుల దుకాణాన్ని సందర్శించినప్పుడు మీ సొంత భద్రత కోసం ఎల్లపుడూ మీ మందులు చీటీ తీసుకొని వెళ్ళగలరు.**

**ఈ క్రిందివి చట్టరీత్య తప్పు పద్దతులు:**

- మందుల పేర్లు చేతుల మీద రాసుకొని, విక్రయించడం కోసం వెళ్ళడం.
- మందుల యొక్క పాత ప్యాకెట్ చూపించడం.
- రంగు, ధర ద్వారా మందుల కోరడం.
- మొబైల్ సందేశాలపై మందుల పేరు చూపించడం.
- కాగితం చిట్టి పైన మందుల పేర్లు వ్రాయడం.
- ఫోన్ ద్వారా మందులు కోరడం.
- ఈ అక్రమాలు ప్రమాదకరం కూడా.
- మందులు వేరువేరు మోతాదుల్లో, వేరు వేరు వాణిజ్య పేర్లతో, వేరు వేరు కలయికలతో దొరుకుతాయి. ఈ మందుల మధ్య స్వల్ప మార్పులు ఉంటాయి. ప్రిస్ క్రిప్షన్ సరియైన మందు, తగిన మోతాదు, శక్తి తనిఖీ చెయ్యడంలో సహాయ పడుతుంది.
- ప్రిస్ క్రిప్షన్ వేగవంతమైన సహాయానికి తోడ్పడుతుంది.

**కొనుగోలు చేసేటప్పుడు మీ ప్రిస్ క్రిప్షన్ నీ సరిచూసుకోవలెను.**

- ప్రిస్ క్రిప్షన్ మందులు, మందులు తీసుకునే విధానం కూడి ఉంటుంది. చికిత్స యొక్క ప్రభావం మందులకు కట్టుబడి ఉన్న దానిపై ఆధారపడి ఉంటుంది. కావున ప్రిస్ క్రిప్షన్ సమాచారం ప్రకారం మందులు తీసుకోవడం ముఖ్యం.

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines

# ఔషదములు (కొనుగోలు చేసేప్పుడు)



# తీసుకోవలసిన జాగ్రత్తలు




| | |
|---|---|
| మందుల దుకాణం గురించి తెలుసుకోవలసినవి | ❖ప్రభుత్వం ద్వారా ధృవికరించబడిన (లైసెన్స్డ్ ) మందుల దుకాణం నుండి మాత్రమె మందులను కొనుగోలు చేయగలరు.<br>❖ప్రభుత్వం చేత ఆమోదించబడని మందుల దుకాణముల నుండి మందులు కొనుగోలు చేయకూడదు.<br>❖ఫార్మసిస్ట్ ని మందులు ఎలా వేసుకోవాలో అడిగి వేసుకోవాలి. |
| ఎల్లప్పుడు మీవెంట మందుల చిటీని తీసుకెళ్ళాలి. | ❖మందులు కొనుగోలు చేయు ప్రతీసారి మందుల చీటీని చూపించి తీసుకోవాలి.<br>❖వైద్యుడు సూచించినప్పుడు తప్ప ఒకే మందుల చీటీని ఒకటి కంటే ఎక్కువ సార్లు వాడకూడదు.<br>❖మందులు కొనుగోలు చేసే వేళ నిదానమే ప్రధానము. |
| మందులు కొనుగోలు చేసాక మరొకసారి అన్ని సరిచూసుకోనవలెను. | ❖మందుల రశీదు తప్పనిసరిగా తీసుకోగలరు.<br>❖మందులపై ఉన్న ధరకే మందులు కొనుగోలు చేయవలెను.<br>❖పాడైపోయిన లేదా సీసా నుండి బయటికొచ్చిన ఆనవాలున్న పగిలి ఉన్న మందుల సీసాలను కొనుగోలు చేయకూడదు. |
| ఫార్మసిస్ట్: నీ యొక్క మందుల సలహాదారు. | ❖మందులకు సంబంధించిన సలహాలకు, సూచనలకు ఫార్మసిస్ట్ ను సంప్రదించగలరు.<br>❖మందుల చీటీ లేని పక్షంలో ఫార్మసిస్ట్ ను సంప్రదించిన తరువాత మందులు కొనుగోలు చేయగలరు. |

## BE SAFE BE SURE

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines



# ద్రవ్య ఔషధములు

## తీసుకొను పద్ధతి

1

**కొలత ప్రకారము తీసుకొనవలెను (స్పూన్, కప్) పై విధంగా తీసుకోవలసిన ఔషధములు**

**సిరపులు, సొల్యూషన్స్ , ఎలిగ్జర్లు , లింక్టస్**

- ➢ బాటిల్ తో పాటు ఇచ్చే ప్లాస్టిక్ క్యాప్ పై ఉండే కొలత ప్రకారం ఇచ్చిన ద్రవ్య ఔషదమును తీసుకోవాలి.
- ➢ వంటింట్లో ఉండే స్పూన్ తో కానీ, బాటిల్ తో కానీ ద్రవ్య ఔషధము తీసుకోకూడదు.
- ➢ వైద్యులు లేదా ఫార్మసిస్ట్ లు సూచిస్తే తప్ప సొంతంగా ఔషదమును నీటితో కలిపి తీసుకోకూడదు.

2

**త్రాగే ముందు ఔషధ సీసాను ఊపి తీసుకోవలెను**

1. ఎమల్షన్స్
2. సస్పెన్షన్స్

3

**పొడి ఔషధములను నీటితో కలిపి తీసుకొనవలెను**

- ➢ కాచి చల్లర్చిన నీటిని ఔషధ సిసాపై ఇచ్చిన గీత వరకు కలిపి పొడి ఔషధము సమానంగా కలిసేంతవరకు సీసాను ఊపవలెను.
- ➢ ఆ తరువాత అలా చేసిన ద్రవ్య ఔషదమును. సీసా పై సూచించిన విధముగా భద్రపరచవలెను, సూచించిన విధంగా తీసుకొనవలెను.

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

Campaign for Awareness on Responsible Use of Medicines

# మందులు వేసుకునేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు



**టాబ్లెట్ అమాంతరం ఒక్క సారిగా మొత్తం తీసుకోవలెను**

- టాబ్లెట్ విచ్ఛిన్నం, తుంపడం లాంటివి వైద్యుడి సలహా మేరకు మాత్రమే చెయ్యవలెను.
- మొత్తం టాబ్లెట్ గ్లాసు నీటితో తీసుకోవలెను.
- పడుకొని ఉన్నపుడు టాబ్లెట్ తీసుకోకూడదు.

**డిస్పర్సిబల్ టాబ్లెట్: మింగ కూడదు**

ఒక టేబుల్ స్పూన్ లేదా (5-10ml) ఒక చిన్న కప్పు తీసుకొని అందులో 5-10ml మంచినీళ్ళు తీసుకొని టాబ్లెట్ ని కరిగించి మొత్తం మిశ్రమాన్ని తీసుకోండి.

**చూవెబుల్ టాబ్లెట్: మింగకూడదు**

టాబ్లెట్ ని నీటిలో పొడి అయ్యే వరకు నమిలి, ఆ పొడిని గ్లాసు నీటి సహాయంతో మింగవలెను.

**మౌత్ డిసాల్వ్ టాబ్లెట్:**

టాబ్లెట్ నీ నోటిలో కరిగేంతవరకు పెట్టుకొని, లాలాజలం లో కరిగిన టాబ్లెట్ ని మింగేయవలెను.

**సబ్ లింగువల్ టాబ్లెట్: కొరకడం, మింగడం, నమలడం లాంటివి చేయకూడదు.**

ఈ టాబ్లెట్ ని నాలుక కింద పెట్టుకొని కరగనివ్వాలి. ఔషదం ఇక్కడ విడుదల అయ్యి నేరుగా రక్తంలోకి నాలుక కింద నాళాల ద్వారా చేరుతుంది.

**టాబ్లెట్ రకాన్ని లేబుల్ చదవడం ద్వారా తెలుసుకోవచ్చు లేదా డాక్టర్/ఔషధ విక్రేతను సంప్రదించండి.**

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines

# ఔషధ మోతాదును గుర్తుపెట్టుకోండి






## వైద్యుడు సూచించిన మందుల కోర్సును పూర్తిచేయ్యవలెను

- వైద్యుడు సూచించిన మందుల మోతాదు, చికిత్స కాలం వరకు మందులు తప్పనిసరిగా వాడవలెను.
- మందులు మధ్యలో ఆపకూడదు, వ్యాధి లక్షణాల నుండి ఉపశమనం కలిగినా కూడా పూర్తి కాలపరిమితి వరకు వాడవలెను.
- క్షయ వ్యాధి, హెచ్ ఐ వి, మధుమేహం, అధిక రక్తపోటుకు చికిత్స చాలా కాలం వరకు అవసరం. ఈ మందులు వైద్యుల సలహా లేకుండా ఆపకూడదు.

## మీ మందు మోతాదు రెట్టింపు చేసుకోకూడదు

- మీరు మందులు సమయానికి వేసుకోవడం మర్చిపోతే గుర్తు వచ్చిన వెంటనే వేసుకోవలెను. ఒకవేళ ఆ సమయం తర్వాత మోతాదుకు దగ్గర ఉన్నట్లయితే మానవలెను. ఒకవేళా రెట్టింపు మోతాదు వేసుకుంటే అదీ ప్రమాదకరమైనది కావచ్చు.
- ఒకవేళ మీరు మందులు వేసుకోవడం చాల మోతాదులు మరిచిపోతే వైద్యుడు లేదా ఔషధ విక్రేతను సంప్రదించండి.

## మీ ఔషధ మోతాదును గుర్తు పెట్టుకునే విధానం

- మీ మందుల యొక్క సమయాన్ని మోతాదును అన్ని ఒక మందుల పట్టికలో వ్రాసి పెట్టుకోవలెను ఈ పట్టికను రిఫ్రిజిరేటర్/డ్రెస్సింగ్ టేబుల్ / పడుకునే మంచం దగ్గర ఉంచినచో మరిచే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.
- గోడపైన క్యాలెండర్ కు మీరు తీసుకున్న మోతాదు తర్వాత దానిపై గుర్తుపెట్టడం వలన మందుల యొక్క ట్రాక్ ఉంచడంలో సహాయపడుతుంది.
- మీ గడియారం/ సెల్ ఫోన్ / కంప్యూటర్ లో గుర్తుగా అలారం పెట్టుకోవడం వలన మరియు క్యాలెండర్, రిఫ్రిజిరేటర్ దగ్గర పెట్టిన గమనిక ద్వారా గుర్తుపెట్టుకోవచ్చు.
- “పిల్ బాక్స్” లో ఏరోజు, ఏ సమయానికి తీసుకోవలసిన మందులు వేరు వేరుగా అమర్చి ఉంటాయి. ఈ బాక్సులో వారంతం రోజులకు సరిపడేవి ఉంటాయి. ఇది గుర్తు పెట్టుకోవడానికి సహాయపడుతుంది.

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines

# పిల్లలు, వారి మందులు



Image Credit: Clumsyclariss.blogspot.com

## పిల్లలకు మందులు ఇవ్వడానికి ముందు వైద్యుడిని సంప్రదించండి.

- ✓ పిల్లలకు మందులు డాక్టర్/ఔషధ విక్రేత సలహామేరకు ఇవ్వాలి. మందుల ప్రకటనలను బట్టి ఇవ్వకూడదు.
- ✓ పిల్లలకు మందులు వారి శరీర బరువును బట్టి ఇస్తారు. కావున ఇతర పిల్లల మోతాదు, పాత చిట్టిలో కలిగిన మోతాదు ఇవ్వకూడదు వారి లక్షణాలు పోలి ఉన్నాకూడా.
- ✓ ప్రతీ అసౌకర్యానికి, ఫిర్యాదుకు మందులు ఇవ్వకూడదు. కొన్ని మందులు మంచి రుచి ఉన్నప్పటికీ ఇవ్వకూడదు.
- ✓ మందులు అనారోగ్యంగా ఉన్నప్పుడు లేదా బాధ నుండి ఉపశమనం కలగడానికి తీసుకుంటారని పిల్లలకు వివరించవలెను.

## మందులు పిల్లలు నుండి దూరంగా ఉంచవలెను!

మందు పిల్లల దృష్టి నుండి, వారికి అందని చోటు ఉంచవలెను, వారి ముందు మందులు వేసుకోకూడదు.

మందులు కొనడానికి పిల్లలను మందుల దుకాణానికి పంపకూడదు. ఇది మంచి పద్ధతి కాదు.
పిల్లలకు ఖాళీ మందు డబ్బాలు, సిరంజిలు, ఇన్ హిలర్లు వంటివి ఇవ్వకూడదు,అవి ఆట వస్తువులు కావు.

**పిల్లలకు ప్రేమ, తోడు, స్పర్శ అవసరం.ఇది ఉత్తమ ఔషదం.**


## సూచనలను అనుసరించండి

- ✓ ఉచితంగా పిల్లల ప్రిస్-క్రిప్షన్, రిపోర్ట్లు కాలక్రమానుసారం ఒక ఫైల్ లో భద్ర పరచవలెను. డాక్టర్ని సంప్రదించడానికి వెళ్ళినప్పుడు ఇవి చూపించినచో పిల్లల అనారోగ్యం గురించి డాక్టర్లకు మొత్తం అవగాహన వస్తుంది. పిల్లలకు మందుల ద్వారా వచ్చు ఎలర్జీలను కూడా గమనించి రాసుకోవలెను.
- ✓ పిల్లలకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండు సార్లు గమనించవలెను. డాక్టర్/ఔషధ విక్రేయుని సూచనలను పాటించవలెను.
- ✓ మందులు వారి ప్యాకెట్ లోనే ఉంచవలెను మరియు పిల్లల పేర్లు వ్రాసి పెట్టవలెను. దీని ద్వారా వేరే పిల్లల మందుల నుండి కలిసిపోకుండా ఉండటంలో తోడ్పడుతుంది.
- ✓ పిల్లలకు మందులు చీకటిలో ఇవ్వకూడదు ఎందుకంటే తప్పు మందు లేదా పొరపాటు మోతాదు ఇచ్చే అవకాశం ఉంటుంది.

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines



# గర్భిణులు తీసుకోవలసిన ఔషదములు మరియు పాటించవలసిన జాగ్రత్తలు, సూచనలు

- మందులు మీ ఆరోగ్యానికి ముఖ్యమైనవి కానీ, కొన్ని రకముల మందుల వలన మీ బిడ్డకు ప్రమాదకరము.

- వైద్యునకు మీ స్థితిని వివరించగలరు.(గర్భం ధరించియున్నారా లేదా గర్భం దాల్చాలనుకుంటున్నారా) మీ స్థితికి తగినట్టు వైద్యులు మందులను సూచిస్తారు.

**మీరు గర్భవతి అను విషయమును వైద్యునకు, దంత వైద్యునకు, ఫార్మసిస్ట్ కు, నర్సుకు తెలుపగలరు !**

వైద్యున్ని సంప్రదించకుండ ఎటువంటి ఔషదములు తీసుకొనరాదు.(నాటు వైద్యము, చెట్ల మందులు, హోమియోపతి మందులు) !

ధూమపానము మరియు మద్యపానము చేయకూడదు !

**కొన్ని ఔషదములు (మందులు), పొగత్రాగుట, మద్యం సేవించుట మీ బిడ్డకు హానికరము**

**కడుపులో బిడ్డ ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తప్పకుండ తీసుకోగలరు.!**


Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines

# డ్రగ్




# ఇంటరాక్షన్

### డ్రగ్ – డ్రగ్ ఇంటరాక్షన్ (Drug — Drug interaction)
### ఔషధము – ఔషధము మధ్య గల పరస్పర ప్రభావము

- రెండు లేదా రెండు కంటే ఎక్కువ ఔషదాలు (మందులు) ఒకేసారి తీసుకున్నట్లయితే, ఒకదాని ప్రభావం ఇంకొక దానిపై పడి తక్కువ / హానికరమైన / అవసరమైన లేదా ఎటువంటి ప్రభావం చూపించకపోవచ్చు.
- మీరు డాక్టర్ ని / దంత వైద్యులు / ఫార్మసిస్ట్ ని కలవడానికి వెళ్ళే ప్రతీసారి మీ మునుపటి మందుల చీటీలను (ప్రిస్ క్రిప్షన్)నీ మరియు వాడుతున్న మందులను మీ వెంట తీసుకెళ్ళగలరు.
- వైద్యుడు లేక ఫార్మసిస్ట్ సూచించిన విదానములోనే మందుల వాడకం జరగాలి.

**ఉదాహరణలు**

•సిప్రోఫ్లోక్ససిన్ (Ciprofloxacin) మరియు ఐబుప్రోఫెన్(Ibuprofen) ఒకేసారి తీసుకున్నట్లయితే మూర్ఛ రోగం ఒచ్చే అవకాశాలు పెరుగుతాయి.

### (డ్రగ్ — ఫుడ్ ఇంటరాక్షన్) Drug — Food Interactions
### ఔషధము – ఆహారము మధ్య గల పరస్పర ప్రభావము

- ద్రవ ఆహారము (మద్యం, పాలు, ద్రాక్షరసము) మందులతో కలిపి తీసుకున్నట్లయితే ఔషధ ప్రభావం తగ్గడం కానీ, హానికరంగా కాని మారడం జరుగుతుంది.
- ఖాళీ కడుపులో మందులు తీసుకోమని సూచించిన యెడల తినడానికి ఒక గంట ముందుకానీ లేదా తిన్నాక రెండు గంటల తరువాత మందులు వేసుకోవాలి.

**ఉదాహరణలు**

•ఆహారము తీసుకున్న రెండు గంటలలోపు సిప్రోఫ్లోక్ససిన్ (Ciprofloxacin) అనే మందు తీసుకోవడం వలన ఔషధ ప్రభావము తగ్గిపోవును.

•పారసిటమాల్ (Paracetamol) మద్యంతో తీసుకున్నట్లయితే కాలేయము చెడిపోయే అవకాశాలు పెరుగుతాయి.

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

Campaign for Awareness on Responsible Use of Medicines

# మందులు మరియు వాటి ప్రచారణ



### ప్రలోభానికి గురి కాకూడదు:

**ఎరవేసి ప్రచారణ మరియు ప్రకటనకు ప్రలోభపడి అనారోగ్యపాలవకూడదు**

- ప్రతి ఔషధము హానికరమైనది. ప్రచారణ ద్వారా తెలుసుకొని స్వతహాగా మందులు తీసుకోవడం కూడా హానికరమే.
- కొన్ని అలోపతిక్ (నాన్ ప్రిస్ క్రిప్షన్) మందులు, ఆయుర్వేద, హోమియోపతి, యునాని మందుల ప్రకటనలను చట్టం అనుమతించింది.
- కొన్ని జబ్బులు నయం కావు.
- ఉదా: బరువు తగ్గుట/ పెరుగుట, మధుమేహం, ఎయిడ్స్, ఎత్తు పెరగడం, జుట్టు నష్టం తగ్గించుట.
- ఇలాంటివి చూసి మోసపోకూడదు.
- అల్లోపతిక్/హోమియోపతిక్/ఆయుర్వేద మందులు కూడా హానికరమైనవే. అవి పూర్తిగా సురక్షితం, నయం చేస్తాయి అంటే నమ్మకూడదు, వైద్యుని సలహా మేరకు తీసుకోవాలి.

### తప్పు దారి పట్టించే ప్రచారణ వలన / కష్టపడిన డబ్బును వృధా చేసుకోకూడదు / మరియు ఆరోగ్యాన్ని కోల్పోవద్దు.

**ఔషధాలు వాడే ముందు క్రింది సూచనలు పాటించాలి**

- నమ్మదగిన కంపెనీ మరియు సంస్థ.
- చిరునామా, ఫోన్ నంబరు, వెబ్ లేబుల్స్ తనిఖీ చేయాలి.
- వేదనలు నమ్మకంగా, శాస్త్రీయంగా సాధ్యం అయ్యేలా కనిపిస్తాయి. అన్ని కొనుగోళ్ళ బిల్లులు ఉంచవలెను.
- ఉత్పత్తి యొక్క సమస్యలను, అనుమానాలను సమీప డ్రగ్ కంట్రోల్ ఆఫీసులలో ఫిర్యాదు చెయ్యవలెను.

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org

CARUM
Campaign for Awareness on Responsible Use of Medicines

# ఫిర్యాదుల డబ్బా




# ఫిర్యాదుల సమాచారం కొరకు

## చట్టరిత్యా

- ❖ ఆరోగ్యానికి సంబంధించిన దాదాపు అన్ని మందులు అర్హత కలిగిన, నమోదు చేయబడిన ఫార్మసి అభ్యర్థులచే, ప్రభుత్వ సంస్థచే గుర్తించబడిన దుకాణాలలో మాత్రమే అమ్మబడాలి.
- ❖ మందులు కొనగానే, దుకాణదారు తగిన రశీదు వినియోగదారులకు ఇవ్వవలసి ఉంటుంది. ఈ రసీదులో మందు యొక్క కంపెనీ పేరు (తయారీ దారు పేరు), బ్యాచ్ సంఖ్య తెలుపవలసి ఉంటుంది. ఏదేని కారణం చేత ఇచ్చిన మందులు వికటించిన, పనిచేయకపోయినా ఈ వివరాల ద్వారా తెలుసుకొనే వీలుంటుంది.
- ❖ దుకాణదారు నాణ్యమైన, కొత్త మందులను మాత్రమే అమ్మవలెను.
- ❖ యజమాని మందుల దుకాణాన్ని ప్రభుత్వ నిభందనల ప్రకారం నిర్వహించవలసి ఉంటుంది.
- ❖ మందులపైన ముద్రించియున్న ధరకంటే ఎక్కువ రేటుకు మందులను అమ్మరాదు.
- ❖ ప్రభుత్వ నమోదు కల్గిఉన్న వైద్యుడు వ్రాసిన మందులకు మాత్రమే దుకాణదారు మందులు అమ్మవలెను.

## ఫిర్యాదుకు కావాల్సిన/ ఉండవలసిన కారణాలు

- ❖ దుకాణంకు దృవీకరణ/ అర్హాత సర్టిఫికేట్ లేనియెడల.
- ❖ కొనుగోలు చేసిన మందులకు దుకాణదారు రశీదు యివ్వని యెడల/ నిరాకరించిన యెడల.
- ❖ కొనుగోలు చేసిన మందులపై ఏమైనా అనుమానాలుంటే అంటే అవి సరియైన ప్రమాణాలు లేకపోయినా, గుర్తింపు లేని పరిశ్రమలో తయారై ఉన్న యెడల, విషపూరితంగా కనిపించిన యెడల మొదలైన కారణాలు.
- ❖ చూడగానే దుకాణం నిర్వహణా సరిగా కనిపించని యెడల.
- ❖ ముద్రించిన ధరకన్నా దుకాణదారు ఎక్కువ ధరకి అమ్మినట్లయితే.
- ❖ సరియైన మందుల చిట్టీ అంటే గుర్తింపు పొందని వైద్యుడి మందుల కాగితం రాస్తే అట్టిదానికి మందులు అమ్మకం జరిగితే.

## ఎవరికి ఫిర్యాదులు ఇవ్వవచ్చు?

1. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (మీ రాష్ట్రం లోనిది)
2. కన్స్యూమర్ ఫోరం (మీ జిల్లాలోనిది)
3. ఆన్ లైన్ లో జతచేయడానికి ఈ క్రింది వెబ్ సైట్ లో లాగిన్ అవ్వండి.

(www.core.nic.in)

Supported by:
PHARMACY COUNCIL OF INDIA
Statutory body under the Ministry of Health & Family Welfare, Govt. of India
www.pci.nic.in

Issued in public interest by:
INDIAN PHARMACEUTICAL ASSOCIATION
COMMUNITY PHARMACY DIVISION
www.ipapharma.org